## యౌవ్వనులకు మరియు పెద్దలకు

# మిషను పొలపు వార్తలు

## దక్షిణ ఆసియా-పసిఫిక్ డివిజను



### నాల్గవ  త్రిమాసము

### అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025

అనువాదం :

**డాఫోడిల్ & ఎమరాల్డ్**

# విషయసూచిక


**థాయిలాండ్**

1వ నివేదిక - **అమెజాన్ నదిపై నిరీక్షణ** ........................................................ 5
అక్టోబరు 04

2వ నివేదిక - **క్షమాపణ మరియు తలవెంట్రుకలు (జట్టు)** ................................8
అక్టోబరు 11

3వ నివేదిక - **పడవలో అపరిచితుడు** ..................... .......................................11
అక్టోబరు 18

4వ నివేదిక - **వెలుగు మరియు ఒక స్వరం** ................................................ 13
అక్టోబరు 25

5వ నివేదిక - **నిత్యత్వం కొరకు బోధించుట** ................................................15
నవంబరు 01

**చిలీ**

6వ నివేదిక - **దేవుని ఆన్‌లైన్ పిలుపు** ........................................................18
నవంబరు 15

7వ నివేదిక - **కణితి (ట్యూమర్) స్వస్థత కొరకు ప్రార్థించుట** ........................21
నవంబరు 25

8వ నివేదిక - **ఈక్వెడార్‌లో ఉత్తేజకరమైన జీవిత అనుభవం** ..............................24
నవంబరు 22

9వ నివేదిక - **జీవితాన్ని మార్చిన ప్రయాణం** ......................................................27
నవంబరు 29

10వ నివేదిక - **ఊహించని రీతిగా మిషనరీలు అగుట** ............................ 30
డిసెంబరు 06

11వ నివేదిక - **'ర్యాప్' సంగీతకారుడి నుండి బోధకుడిగా** ........................ 33
డిసెంబరు 13

12వ నివేదిక - **కలగన్న ఒక ఉద్యోగం** ........................................................ 36
డిసెంబరు 20

13వ నివేదిక - **13వ సబ్బాతు -ప్రతిచోటను ఎడ్వెంటిస్టులే** .......................... 38
డిసెంబరు 27

## సంపాదక కార్యనిర్వహణ వర్గము

| | | |
|---|---|---|
| ఆండ్రూ మెక్‌ఛెస్‌ని | : | సంపాదకుడు |
| వెండీ ట్రిమ్ | : | సహాయ సంపాదకులు |
| ఎమిలి హార్డింగ్ | : | కూర్పు డిజైనింగు |

## ఎడ్వెంటిస్టు సేవ శాఖ కార్యాలయం

| | | |
|---|---|---|
| గేరీ క్రూస్ | : | డైరెక్టరు |
| రిక్ కాజియుర | : | సమాచార డైరెక్టరు |
| హోమర్ ట్రెయారిటిన్ | : | అధ్యయన కేంద్రము డైరెక్టరు |

## సమాచార శాఖ కార్యవర్గం

| | | |
|---|---|---|
| ఆండ్రూ మెక్ షెన్సి | : | సంపాదకులు, మిషను పొలపు |
| లారీ ఫావ్వో | : | ప్రాజెక్టు మేనేజరు |
| కైలా ఇవర్టు | : | ప్రాజెక్టు మేనేజరు |
| రికి ఆలివర్సు | : | వీడియో ప్రొడ్యూసరు |
| డొన్నా రోడిల్ | : | సహాయ సంపాదకురాలు |

వెబ్‌సైట్ : **www.adventist.mission.org.**

# ప్రియమైన సబ్బాతు బడి నాయకులకు

ఈ త్రిమాసము యొక్క మిషను పొలపు వార్తలు దక్షిణ అమెరికా-పసిఫిక్ డివిజను నుండి వచ్చుచున్నవి. ఈ డివిజను అర్జెంటీనా, బొలీవియా, బ్రెజిల్, చిలీ, ఈక్వెడార్, ఫాక్లాండ్ దీవులు, పరాగ్వే, పెరూ మరియు ఉరుగ్వే దేశములలోని సెవెంత్ డే ఎడ్వెంటిస్టు సంఘ పరిచర్యను పర్యవేక్షించుచున్నది. అట్లాంటిక్ మరియు పసిఫిక్

మహా సముద్రాల ప్రక్కనే ఉన్న ద్వీపాలలో 343 మిలియన్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. వీరిలో 2.6 మిలియన్ల మంది ఎడ్వెంటిస్టులు. ప్రతి 130 మందికి ఒక ఎడ్వెంటిస్టు నిష్పత్తిలో ఉన్నారు. 3 సంవత్సరాల క్రితము ప్రతి 136 మందికి ఒక ఎడ్వెంటిస్టు నిష్పత్తిలో ఉండేది. ఇప్పుడు కొంత స్వల్పమైన పెరుగుదల కనబడుచున్నది.

ఈ త్రిమాసము యొక్క 13వ సబ్బాతు కానుకలు బ్రెజిల్ మరియు చిలీ దేశాలలోని మిషన్ ప్రాజెక్టులకు తోడ్పాడును ఇస్తున్నాయి. దక్షిణ అమెరికా డివిజనునందు ఈ క్రింద పేర్కొనబడిన ప్రాజెక్టుల కొరకు 13వ సబ్బాతు కానుకలు వినియోగించబడును.

13వ సబ్బాతు కానుకలు వినియోగించబడు 4 ప్రాజెక్టులు :

1. బ్రెజిల్ నందలి సైరేలోని పెర్నింబుకానో ఎడ్వెంటిస్ట్ అకాడమీ నందు చర్చి నిర్మాణము.
2. చిలీ నందలి చిల్లాన్‌లోని చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీ నందు డార్మిటరీలు మరియు మిషనరీ శిక్షణా కేంద్రం నిర్మించుట.
3. చిలీనందలి తక్కువ ఆదాయం వచ్చు 100 చర్చీలలో పిల్లల సబ్బాతుబడి తరగతి బదులు నిర్మించుట.

మిషన్ పరిచర్య కొరకు ఇతరులను ప్రోత్సహించినందులకు మీకు కృతజ్ఞతలు.

ఇట్లు
క్రీస్తునందు మీ సేవకులు
**ఆండ్రూ మెక్‌ఛెస్‌నీ**
సంపాదకులు, మిషను పొలపు వార్తలు





# అమెజాన్ నదిపై నిరీక్షణ

**కాస్సీ – బ్రెజిల్**

కొంతమంది పాస్టర్లు చర్చికి అనుబంధంగా ఉన్న గృహాలలో (పార్శనేజ్‌లలో) నివసిస్తున్నారు. మరికొంతమంది వారు పరిచర్య చేయుచున్న చర్చీలకు దూరంగా ఉన్న ఇళ్ళు కొనుగోలు చేయడం లేదా అద్దెకు తీసుకోవడం చేస్తుంటారు. అయితే పాస్టరు కాస్సీ ఒక పడవలో నివసిస్తున్నారు. ఆ పడవ ఒక చర్చి కూడా అది నీటి మీద తేలియాడే చర్చి.

కాస్సీ యొక్క తేలియాడే చర్చి, 2016వ సంవత్సరం, మొదటి త్రిమాసపు 13వ సబ్బాతు కానుకల సహాయంతో కొనుగోలు చేయబడెను. మీ వంటి విశ్వాసులు ధారాళంగా కానుకలు సమర్పించడం ద్వారా, అమెజాన్ నది తీరం వెంబడి ఉన్న మారుమూల గ్రామాలలోని ప్రజలను చేరుకొని, వారికి పరిచర్య చేయుటకు కాస్సీకి సహాయం చేశారు.

ఈరోజున మనం నేర్చుకొనబోవు మిషను పొలపు వార్తలు, పాస్టరు కాస్సీ మరియు “అమెజాన్ యొక్క నిరీక్షణ” అని పిలువబడే తేలియాడే చర్చి యొక్క పనిని గురించి తెలుపుచున్నవి.

అమెజాన్ నదిలో ప్రయాణం చేస్తూ, కాస్సీ తన పడవలో ఒక గ్రామానికి చేరుకున్నప్పుడు, కాస్సీ ఇంటింటికి వెళ్ళి తనను పరిచయం చేసుకొని, ప్రజల నమ్మకాన్ని పొంది, వారితో స్నేహం పెంచుకునేవాడు. ప్రజలతో పరిచయం పెంచుకోవడానికి మొదట్లో కొన్నిరోజులపాటు కాస్సీ ఇబ్బంది పడ్డాడు. అతడు ఎవరో అక్కడి ప్రజలకు తెలియదు. కాబట్టి మొదటి కొన్నిరోజులు సవాలులతో కూడుకున్నవి. మొదటిసారి ఆ ప్రజలను దర్శించినప్పుడు, ముందుగా ఆ గ్రామ నాయకుల గృహాలకు వెళ్ళాడు. మిగిలిన వారిని కలుసుకోవడానికి, గ్రామ నాయకుల మద్దతు కాస్సీకి అవసరము. కాస్సీ, గ్రామ పెద్దలను, మిగతా ప్రజలను నీటిపై తేలియాడే తన పడవ చర్చి లోపల చూడమని వారిని ఆహ్వానించేవాడు.

కాస్సీ పడవలో జరిగిన మొదటి సమావేశం ఒక వేడుక వలె జరిగింది. కాస్సీ మరియు అతని భార్య క్రైస్తవ కీర్తనలు, ఆహారం మరియు చిత్రలేఖనం పోటీలలో బహుమతులు ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు. వారు ఇచ్చే బహుమతులలో కొన్ని వంట పాత్రలు, విద్యుత్ పాన్లు, మరియు సాకర్ బంతులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కాస్సీ, బైబిలు నుండి ఒక ఉత్తేజకరమైన సందేశమును ప్రజలకు బోధిస్తాడు. ప్రతి సాయంత్రం తాను నిర్వహించే బైబిలు ఆధారిత సెమినార్లకు తిరిగి రావాలని ప్రజలను ఆహ్వానిస్తాడు. మొదటి

వారం సమావేశంలో వివాహము, పిల్లల పెంపకం, మరియు ఆరోగ్యం వంటి అంశాలు బోధించేవాడు. రెండ వారంలో 25 నుండి 30 రోజులపాటు ప్రతి సాయంత్రం బైబిలు అధ్యయనాలు ప్రారంభించారు. పగటి వేళలలో కాస్సీ మరియు అతని బృందము ఆరోగ్యకరమైన ఆహారం తయారు చేసుకొనుట, పాటలు పాడటం మరియు గిటారు వాయించుట నేర్పించేవారు. అక్కడి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించుటకు ఒక వైద్యుడు మరియు ఒక దంత వైద్యుడు కూడా గ్రామానికి వచ్చేవారు.

తమ జీవితాలను మెరుగుపర్చవలెనను హృదయపూర్వకమైన కోరికతో కాస్సీ తమ యొద్దకు వచ్చియున్నాడని ప్రజలను తెలుసుకున్నప్పుడు, వారు తరచుగా ప్రతి సాయంత్రం జరిగే సమావేశాలకు హాజరయ్యేవారు. తేలియాడే చర్చి యొక్క ఆరాధనా స్థలంలో దాదాపు 150 మంది వ్యక్తులు ఆరాధించుటకు సరిపోయేది.

ఒక గ్రామంలో మొదటి నెలలో ఆరాధనా కార్యక్రమాలు జరుగుచుండగానే, అక్కడ సెవెంత్ – డే ఎడ్వెంటిస్టు చర్చి నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయి. సాధారణంగా 30 నుండి 50 రోజులలో త్వరగా చర్చి నిర్మించబడుతుంది. ఎడ్వెంటిస్టు చర్చి కాన్ఫరెన్స్ వారు, గ్రామంలో చర్చి నిర్మాణానికి, భవన నిర్మాణ కార్మికులను నియమిస్తారు. మరోవైపు కాస్సీ గ్రామ ప్రజలకు బైబిలు అధ్యయనాలు ముగింపుకు వచ్చినప్పుడు, సమావేశంలో పాల్గొనిన వారిని, బాప్తిస్మం ద్వారా తమ హృదయాలను యేసుక్రీస్తుకు సమర్పించవలసినదిగా విజ్ఞప్తి చేసేవాడు.

మొదటి గ్రామంలోని ప్రజలకు బాప్తిస్మం ఇచ్చే సమయానికి, కొత్త చర్చి, నూతన విశ్వాసుల కొరకు సిద్ధంగా ఉంటుంది. అప్పుడు అన్ని ఆరాధనా కార్యక్రమాలు, మరియు ఇతర సమావేశాలు తేలియాడే చర్చి నుండి నూతన చర్చి, నూతన భవనంలోకి మార్చబడతాయి.

కాస్సీ, నూతన చర్చి సభ్యులను విశ్వాసము నందు బలపడటానికి, తీవ్రంగా కృషి చేస్తాడు. యేసుక్రీస్తు వారి కోసం ఏమి చేశాడో, ఆ విషయాలను వారు ఇతరులతో పంచుకోవాలని కాస్సీ వారిని ప్రోత్సహించేవాడు. గృహ దర్శింపులు, మరియు అదనపు బైబిలు అధ్యయనాల ద్వారా వారికి విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడానికి అతడు పనిచేసేవడు. నూతనంగా ఏర్పడిన సంఘమును బలపర్చడానికి, నూతన విశ్వాసులకు సబ్బాతు దినమున సబ్బాతుబడి కార్యక్రమములు మరియు దైవారాధన కార్యక్రమములు నిర్వహించునట్లు వారికి శిక్షణ ఇచ్చేవాడు. సబ్బాతు దిన ప్రార్ధనా సమావేశాలతో పాటుగా ఆదివారం మరియు బుధవారం సాయంత్రాలలో ప్రార్ధనా సమావేశాలు ఏర్పాటు చేయడంలో

కూడా వారికి శిక్షణ ఇవ్వబడేది.

కాస్సీ 5 నెలల పాటు తన తేలియాడే చర్చితో ఆ గ్రామంలో ఉండే వాడు అక్కడ క్రొత్త చర్చిని ప్రారంభించిన తరువాత, కాస్సీ ప్రారంభించిన పరిచర్యను కొనసాగించుటకు ఒక పాస్టరును శాశ్వతంగా ఉండునట్లు నియమించి, చర్చి బాధ్యతను ఆయనకు అప్పగిస్తారు.

కాస్సీ యొక్క తేలియాడే చర్చి, ప్రతి సంవత్సరం రెండు కంటే ఎక్కువ గ్రామాలను సందర్శించేది. ఒక్కొక్క గ్రామం వద్ద కాస్సీ 5 నెలలు ఉండేవాడు. అలా రెండు గ్రామాలలో 10 నెలలు డిసెంబరు, జనవరి మనాస్ యొక్క ప్రధాన నది ఓడరేవులో గడుపుతాడు. అక్కడ తేలియాడే పడవకు మరుసటి సంవత్సర ప్రయాణానికి అవసరమైన మరమ్మత్తులు చేస్తారు. ఆ సమయంలో కాస్సీ, అక్కడి చర్చి నాయకులతో కలిసి భవిష్యత్తులో చేయవలసిన ప్రణాళికలు సిద్ధం చేస్తారు. తదుపరి సంవత్సరానికి గ్రామాలను ఎంపిక చేస్తారు. కాస్సీ తన సెలవు కూడా తీసుకుంటాడు.

కాస్సీ మరియు అతని భార్య రెండు సంవత్సరాలలో నాలుగు గ్రామాలలో 4 సంఘాలను స్థాపించారు. మొత్తం 174 మంది బాప్తిస్మం పొందిరు. తేలియాడే చర్చిపై జరిగిన ఒక ఇంటర్వ్యూలో కాస్సీ ఇలా చెప్పారు. “ప్రతి వ్యక్తికి వారి స్వంత కథ ఉంటుంది. అయిననూ దేవుడు మన వద్దకు ప్రత్యేకమైన వ్యక్తులను పంపుచూ, వారికి తన ప్రత్యేక మార్గంలో నాయకత్వం వహిస్తున్నాడు”.

“హోప్ ఆన్ ది అమెజాన్” అని పిలువబడే తేలియాడే చర్చి చాలా మంది ప్రజలలో నిరీక్షణను కలిగించుచున్నది. 2016లో మీరు ఇచ్చిన 13వ సబ్బాతు కానుకల కొరకు కృతజ్ఞతలు. ఈ త్రిమాసపు 13వ సబ్బాతు ప్రాజెక్టుల కొరకు మీ ప్రార్థనలతో పాటు కానుకలను సమర్పించుట ద్వారా బ్రెజిల్, చిలీలలో యేసుక్రీస్తు రాకడను గూర్చి ప్రకటించగలము. వచ్చేవారం పాస్టర్ కాస్సీ పరిచర్యకు చెందిన కథలు వినండి.

–ఆండ్రూ మెక్ ఛెస్నీ